విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

ఆదివారం 16 నవంబరు, 2025 — 4 పేజీలు

హెల్మెట్ వాడకంపై అవగాహన కార్యక్రమంలో డిఎస్పీ

విశాలాంధ్ర-కందుకూరు : కందుకూరు పట్టణములో శుక్రవారం నెల్లూరు జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఐపీఎస్ ఆదేశాల ప్రకారం, పామూరు బస్టాండ్ నందు ఆర్టీసీ బస్టాండ్ నందు ద్విచక్ర వాహనదారులకు కందుకూరు డిఎస్పీ హెల్మెట్ వాడకంపై అవగాహన కార్యక్రవం ఏర్పాటు చేయడం జరిగింది. దీనిలో భాగంగా ద్విచక్ర వాహనంపై ప్రయాణించేటప్పుడు వాహనం నడిపే వ్యక్తి మరియు వెనుక కూర్చున్న వారు హెల్మెట్ వాడటం వల్ల ఏదైనా అనుకొని ప్రమాదం సంభవించినప్పుడు ప్రాణ నష్టం లేకుండా ఉంటుందని తెలియజేశారు. కావున ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనంపై ప్రయాణం చేసేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని కోరడమైనది ఈ ప్రోగ్రాం నందు కందుకూరు డిఎస్సీ సిహెచ్వి సుబ్రహ్మణ్యం తో పాటు కందుకూరు సిఐ షేక్ అన్వర్ భాష, కందుకూరు పట్టణ ఎస్సై శివ నాగరాజు సిబ్బంది హాజరైనారు.

18న కలెక్టర్ కార్యాలయ వద్ద జరిగే నిరసనలో పాల్గొనండి

అరిగెల సాయి సిపిఐ జిల్లా కార్యదర్శి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సామాజిక న్యాయం సమానత్వ సాధన కోసం జనగణన లో కులగణన చేపట్టాలని కోరుతూ నవంబర్ 18 జరిగే ఆందోళనను జయప్రదం చేయండి. దేశంలో సామాజిక న్యాయం కోసం సమానత్వ సాధన కోసం ఆత్మగౌరవం కోసం దేశవ్యాప్త ఆందోళన చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ సమితి పిలుపు లో భాగంగా మన జిల్లాలో నెల్లూరు జిల్లాలో కలెక్టర్ ఆఫీస్ వద్ద మంగళవారం ఉదయం 10 గంటలకు జరుగుధర్నా నిర్వహించే ధర్నా కార్యక్రమం ల పాల్గొనలని సిపిఐ జిల్లా కార్యదర్శి పిలుపునిచ్చారు అందులో భాగంగా శనివారం కోరు నియోజకవర్గంలోని ఎల్లాయపాలెం చెర్లోపాలెం లోని గిరిజన ప్రాంతాలలో పర్యటించి వారి సమస్యలను తెలుసుకోవడమే కాక నెల్లూరులో జరిగే ఈ నిరసన కార్యక్రమాలకు వాళ్లందర్నీ తప్పకుండా హాజరు కావాలని ఆయన ఆహ్వానించారు ఈ సందర్భంగా అరిగెల సాయి మాట్లాడుతూ సమానత్వం సామాజిక న్యాయం కోసం, మహిళల పైన మైనారిటీల పైన,ఎస్సీ ఎస్టీ ల పైన జరుగుతున్న దాడులు అరికట్టాలని డిమాండ్ చేస్తూ భారత్ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీ మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని కావున మీ ప్రాంతంలోని వాళ్లంతా కూడా ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేయాలని అరిగిన సాయి పిలుపునిచ్చారు ఈ సందర్భంగా సాయి ఆ ప్రాంతంలోని గిరిజనులకు జరుగుతున్న అన్యాయాలను వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి ఈ విషయాలని జిల్లా అధికార యంత్రాంగం దృష్టికి తీసుకువెళ్లి మీ సమస్యలు

2లో

స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించిన పోలీసులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ప్రతి నెల మూడో శనివారం పర్యావరణ పరిరక్షణ కోసం, రాష్ట్రప్రభుత్వంప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా నేడు "వ్యక్తిగత సామూహిక శుభ్రత" అనే అంశంపై ఎస్ బి డీస్పీ శ్రీ శ్రీనివాసరావు ఆద్వర్యంలో జిల్లా పోలీసు కార్యాలయం నందు ప్రతిజ్ఞ చేయించి, ర్యాలీతో పాటు మానవహారం నిర్వహించారు. ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్స్, పోలీస్ కార్యాలయాల నందు స్వచ్ఛత,శుభ్రత కార్యక్రమాలు చేపట్టి, స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. శుభ్రత ఒక వ్యక్తి యొక్క బాధ్యత మాత్రమే కాదు, సమాజం యొక్క సామూహిక బాధ్యత మహిళలు పని చేసే ప్రదేశాలలో వారికి తప్పనిసరిగా సెపరేట్ వాష్ రూమ్స్ అందుబాటులో ఉంచాలి. పబ్లిక్ గ్రీవియన్స్ కు వచ్చే అర్జీ దారులకు, మరియు దివ్యంగు లకు ప్రత్యేక వాష్ రూమ్స్ ఏర్పాట్లు చేయాలి. వ్యక్తిగత సామూహిక శుభ్రత ఆరోగ్యకరమైన సుసంపన్నమైన సమాజానికి రెండు ముఖ్యమైన స్తంభాలు. తదుపరి తరానికి మెరుగైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలి. ప్రతి ఒక్కరి ఆరోగ్యం వారి వ్యక్తిగత శుభ్రతపై ఆధారపడి ఉంటుంది. క్రమం తప్పకుండా చేతులు కడుక్కోవడం అనే అలవాటు విద్యార్థులలో పెంపొందించడం వల్ల అనేక అంటూ వ్యాధుల వ్యాప్తిని నియంత్రించవచ్చు. మనం కలిసి జీవించే ప్రదేశాలు, రోడ్లు, పార్కులు కూడా శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి. ఈ కార్యక్రమంలో , డీకే డబ్ల్యూ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ శ రమణ రెడ్డి స్టూడెంట్స్ పలువురు పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

గ్రంధాలయాలు విజ్ఞాన భాండాగారాలు

జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి పివేణుగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: గ్రంధాలయాలు విజ్ఞాన భాండా గారాలని అటువంటి గ్రంధాలయాలను ఉపయోగించుకుని విజ్ఞానాన్ని పెంపొందించు కోవాలని విద్యార్థులను ఉద్దేశించి జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి పివేణుగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం నెల్లూరు రేబాలవీధిలోని జిల్లా కేంద్ర గ్రంధాలయంలో జాతీయ గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా ఏర్పాటుచేసిన పుస్తకప్రదర్శనను జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా సహకార శాఖ అధికారి గురప్ప, నెల్లూరు అర్బన్ తహసీల్దార్ షఫీమాలిక్ ప్రారంభించారు. పుస్తకాల ప్రదర్శనలో భారత రాజ్యాంగం వ్రాతపతి,గాంధీజీజీవితచరిత్రకు సంబంధించిన అరుదైన చిత్రాలు గల పుస్తకాలు, బాలలకు ఉపయోగపడే కథలు, బొమ్మలపుస్తకాలు ఇంకా అతి ప్రాచీన పుస్తకాలను పొందుపరిచారు. ఈ సందర్భంగా జిల్లా సమాచాం`పౌర సంబంధాల శాఖ అధికారి వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూవిద్యార్థులందరూ ప్రతిరోజూ ఒక గంటసేపు గ్రంథాలయాలకు వెళ్లడం అలవాటు చేసుకుంటే వివిధ అంశాల పట్ల విషయ పరిజ్ఞానంతో పాటు మానసిక ఆనందం, సృజనాత్మకత అలవడుతుందన్నారు. నేటి సెల్‌ఫోన్ ప్రపంచంలో అందరూ సెల్‌ఫోన్లలోనే అన్ని తెలుసుకుం టున్నారని, అయితే గ్రంథాలయాలకు వచ్చి ప్రశాంతవాతవరణంలో పుస్తకాల్లో చదివిన సమాచారమేపదిలంగాగుర్తుంటుందని చెప్పారు. ఇదేచివరి వరకు ఉపయోగపడుతుందన్నారు. ఒక మంచి పుస్తకం ఒక మంచి స్నేహితుడితో సమానమని, విద్యార్థులందరూ గ్రంథాలయాలను వినియోగించుకుని మంచి భవిష్యత్‌ను నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థు లకు గ్రంథాలయాల ఆవశ్యకతను తెలిపి, ప్రతిరోజూ గ్రంథాలయానికి వెళ్లేలా ప్రోత్సహించాలని సూచించారు. జిల్లా సహకారశాఖ అధికారి గురప్ప మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ వరకు గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను ప్రతిఒక్కరూసద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పుస్తక పదర్శనలో చారిత్రాక, సాంస్కృతిక, విజ్ఞాన, సామాజిక విషయాలు తెలిపే అనేక విలువైన పుస్తకాలున్నాయని, ఈ వారంరోజుల పాటు పుస్తకప్రదర్శనను సద్వినియోగం చేసుకుని పుస్తకపఠనానికి చేరువకావాలని ఆకాంక్షించారు. పోటీ పరీక్షలకు సంబంధించి స్టాండర్డ్ పుస్తకాలపై ఆధారపడాలని అప్పుడే ఒక ప్రశ్నకు సంబంధించి పరీక్షలలో ఏవిధంగా అడిగినా సరియైన జవాబు గుర్తించడం సులభమవుతుందని విద్యార్థులకు సూచించారు. నెల్లూరు అర్బన్ తహశీల్దార్ షఫీ మాలిక్ మాట్లాడుతూ గ్రంథాలయాలను వినియోగించుకుని ఎందరో గొప్పవారుగా చరిత్రలో నిలిచిపోయారని, అంతటి ప్రాధాన్యత, ప్రాశస్త్యం గల గ్రంథాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకుని, మళ్లీ పూర్వవైభవం తీసుకొచ్చేందుకు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులకు గ్రంథాలయాలను అలవాటు చేయడాన్ని తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. సభ అనంతరం ఆహుతులకు గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె కుమార్ రాజా పుస్తకాలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

అధ్వానంగా వెంకన్నపాలెం రోడ్డు

విశాలాంధ్ర:-మనుబోలు : మనుబోలు మండలం వెంకన్నపాలెం రోడ్డు అద్వానంగా దర్శనం ఇస్తోంది రోడ్డు పొడవునా గుంతల మయంగా మారింది. వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో వర్షం నీరు నిలిచి ఉండడంతో గుంటామెట్ట తెలియక వాహన సాధకులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఇటీవల ప్రమాదాలు కూడా చోటు కేసు చేసుకున్నట్లు స్థానికులు ఆరోపణలు చేస్తున్నారు. ఈ రోడ్డుపై ఆరు గ్రామాలకు ప్రజలు వెళ్లాల్సిన పరిస్థితి ఉందని ఈ రోడ్డు గుండా ప్రయాణం నరకంగా మారుతుందని వాహన చోటకులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా గుంటలు పూడ్చుండి మహా ప్రభు అంటూ వేడుకుంటున్నారు. ముఖ్యంగా చిన్నపాటి వర్షం పడిన రోడ్డు చిత్తడి చిత్తడిగా మారి ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారని ఆరోపణలు చేస్తున్నారు. ఇకనైనా ఆర్ అండ్ బి అధికారులు స్పందించి తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

ఘనంగా జనజాతీయ గౌరవ దివస్ వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నెల్లూరు జిల్లాబుచ్చిరెడ్డి పాలెంకృష్ణ చైతన్య కళాశాలలో నేడు జన్ జాతీయ దివస్ ను మేర యువ భారత్ ఆధ్వర్యంలో భగవాన్ బిర్సా ముందా జయంతిని పురస్కరించుకొని ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమానికిముఖ్య అతిథిగా హాజరైన జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ తో కలిసి భగవాన్ బిర్సా ముందా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.. అనంతరం జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి మాట్లాడుతూ భగవాన్ బిర్సా ముందాభారతగిరిజనసమాజ చరిత్రలోస్వాతంత్ర్యోద్యమానికి ప్రాణంపోసినమహానాయకుడు. చిన్న వయస్సులోనే బ్రిటీష్ దమనకాండకు, అన్యాయానికి, అణచివేతకు వ్యతిరేకంగా ప్రజల కోసం చేసిన పోరాటం అపూర్వమైనది. ఆయన ధైర్యం,నాయకత్వం, దేశభక్తి మన అందరికీ శాశ్వత ప్రేరణ. ఈ మహానాయకుడి జ్ఞాపకార్థం కేంద్ర ప్రభుత్వం జన్జాతీయ గౌరవ దివస్ ను ప్రకటించడం ఎంతో గొప్ప విషయం."అలాగే ఆయన విద్యార్థులు, యువతను ఉద్దేశించి మాట్లాడుతూ "నేటి యువత దేశ భవిష్యత్తు. మీరు బిర్సా ముందా చూపిన మార్గంలో నడుస్తూ న్యాయం, ధైర్యం, సమానత్వం వంటి విలువలను పాటించాలి. విద్యతో పాటు క్రీడలు, నాయకత్వం, సామాజిక సేవ, పర్యావరణ పరిరక్షణ, డ్రగ్-ఫ్రీ ఇండియా వంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలి. మీలో ఉన్న శక్తి, ప్రతిభను సమాజ అభివృద్ధి కోసం ఉపయోగిస్తే దేశం మరింత ముందుకు సాగుతుంది."అంతకుమించి ఆయన పేర్కొంటూ "ప్రభుత్వం యువత అభివృద్ధి కోసం అనేక అవకాశాలు, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు, నేషనల్, స్టేట్ లెవల్ ప్రోగ్రాములు అందిస్తోంది. మేర యువ భారత్ వేదిక యువతకు నాయకత్వ నైపుణ్యాలు, సేవా భావం, జాతీయ విలువలను పెంపొందించేందుకు పనిచేస్తోంది. ప్రతి విద్యార్థి ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని తన భవిష్యత్తును నిర్మించుకోవాలి. భగవాన్ బిర్సా ముందా చూపిన ధార్మికత, ధైర్యం, సేవా భావం ప్రతి యువకునిలో ఉండాలని" అన్నారు.చివరిగా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు మేర యువ భారత్ బృందాన్ని ఆయన అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, మేర యువ భారత్ సభ్యులు పాల్గొన్నారు.

పొదలకూరులో లక్ష తులసీ దళార్చన

విశాలాంధ్ర - పొదలకూరు: పొదలకూరు పట్టణం లోని శివాలయం వీధిలో వెలసి ఉన్న వెంకయ్య స్వామి ఆలయ ప్రాంగణంలో కొలువైన శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం లో శనివారం లక్ష తులసీ దళార్చన, కుంకుమార్చన లు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.కార్తీక బహుళ ఏకాదశిని పురస్కరించుకొని ఈ వేడుకను జరిపినట్లు ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణమోహనాచార్యులు తెలిపారు. ఆలయ వ్యవస్థాపక ప్రతినిధులు నున్నా మల్లికార్జున భానులోక ప్రియ దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. స్వామి, అమ్మవార్లకు ఉదయం నుంచి అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం అంతా గోవింద నామాలతో మారు మోగింది. అనంతరం భక్తులకు అన్నదానం జరిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఉభయకర్తలు, గోవింద మాలధారులు, పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

విప్రోలో 95 మంది విద్యార్థులకు ఉద్యోగ నియామకాలు

విశాలాంధ్ర-కందుకూరు :ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల ఈ విద్యాసంవ త్సరం లో ప్లేస్మెంట్ రంగంలో మరో కీలక ఘట్టాన్ని నమోదు చేసింది. నవంబర్ 14న జరిగిన విప్రో ఆన్ క్యాంపస్ డ్రైవ్‌లో కళాశాలకు చెందిన తుది సంవత్సరం విద్యార్థులలో మొత్తం 95 మంది ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థుల వివరాలు విప్రో సంస్థ నుంచి అధికారిక నియామక మెయిల్స్ కళాశాలకు అందాయి.ఈ నియామకాలు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, సైబర్ సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ శాఖల విద్యార్థులకు లభించాయి. రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, హెచ్ఆర్ ఇంటర్వ్యూ వంటి దశలను విజయవంతంగా పూర్తి చేసి విద్యార్థులు ఉద్యోగాలను పొందారు.విజయాన్ని పురస్కరించుకుని కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు, అధ్యాపకుల సమక్షంలో వేడుకలు జరిగాయి. తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దడంలో మేనేజ్‌మెంట్ పూర్తి సహకారం అందిస్తోందని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ, మేనేజ్‌మెంట్ మార్గదర్శకత్వం, ప్లేస్‌మెంట్ విభాగం కృషి, విద్యార్థుల నిబద్ధత కలిసి ఈ సంవత్సరాన్ని ప్రత్యేకంగా నిలబెట్టాయని అన్నారు. డిగ్రీ పూర్తికాకముందే విద్యార్థులకు ఉద్యోగాలు లభించడం సంస్థ విద్యార్థులపై చూపుతున్న శ్రద్ధకు ప్రతీక అని అన్నారు.విజయోత్సవాల్లో విభాగాధిపతులు, బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులను అభినందించారు.

కారు ఢీ మహిళ మృతి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం. పవిత్ర పుణ్యక్షేత్రమైన మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి దైవ దర్శనానికి వెళుతూఉండగా ఉదయం 6:30గంటలప్రాంతంలో కారు ఢీ కొని మహిళ మృతి చెంది అనంత లోకానికి వెళ్లిన సంఘటన శనివారం వలేటివారిపాలెం మండలం మాలకొండ సమీపంలో ని ఘాట్ రోడ్ దగ్గర జాతీయ రహదారి పై చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం వలేటివారిపాలెం మండలం చుండి గ్రామానికి చెందిన ఇరుపని దత్తమణి శ్రీ(35) భర్త మాదవరావు తో కలిసి మాలకొండ దైవ దర్శనానికి చుండి నుండి కాలినడకన వెళుతుండగామాలకొండ మెయిన్ ఆర్చీ దగ్గర కు ఉదయం సుమారు 6:30 సమయం అయ్యే సరికి కందుకూరు వైపు నుండి ఏపీ31జె 999నెంబరు గల తెల్లరంగు కారు డ్రైవర్ అతివేగంగా అదుపుతప్పి రోడ్డు మార్జిన్ లో నడుచుకుంటూ వెళుతున్న దత్తుమణిశ్రీ ని వెనుక వైపు గుద్దగా ఆమె ఎగిరి పక్కన రోడ్డు మీద పడిపోగా ఆమె కు తల మీద, ఎడమ కాలు గిరక వద్ద బలమైన రక్త గాయాలు తగిలినవి చికిత్స నిమిత్తం ఆమె భర్త దత్త మణిశ్రీ ని కందుకూరు లోని ఏరియా వైద్యశాలకు అంబులెన్స్ లో తీసుకొని వెళుతుండగా సుమారు 7:00గంటల ప్రాంతం లో చనిపోయింది. డ్రైవర్ అయిన ముద్దాయి పేరం లక్ష్మీ నరసింహా రెడ్డి కడప జిల్లా తొండూరు గ్రామం. మృతురాలు భర్త ఇరుపని మాదవరావు పిర్యాదు మేరకు వలేటివారిపాలెం ఎస్ ఐ మరిడి నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పుస్తక ప్రదర్శన -పుస్తక పఠనం

విశాలాంధ్ర-విడవలూరు: ఈరోజు శాఖ గ్రంథాలయం విడవలూరు నందు గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండవ రోజు పుస్తక ప్రదర్శన పుస్తక పఠనం లైబ్రరీ విశిష్టత పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విడవలూరు తహసిల్దార్ గారు ముఖ్యఅతిథిగా విచ్చేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులకు పుస్తకముల ప్రాముఖ్యత లైబ్రరీ యొక్క ప్రాముఖ్యత పుస్తకాలు చదవడం వంటి పలు విషయాల గురించి విద్యార్థిని విద్యార్థులకు సలహాలు సూచనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అక్షర స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాసులు గారు మరియు వారి సిబ్బంది జడ్పీ హైస్కూల్ యాజమాన్యం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

గిరిజన కుటుంబాలకు చేయూత

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణం లోని 21 వ వార్డు మోడల్ గిరిజనకాలనీ వాసులు నీటి వసతి లేక ఎంతో ఇబ్బంది పడుతున్నారు. వినాయక చవితి సందర్భంగా కంచి పరమేశ్వర్ రెడ్డి దంపతులు ఆ కాలనీకి వచ్చి వాళ్ళు నీటి వసతి లేక ఇబ్బంది పడుతున్న తీరు చూసి మీకు నీటి బోరు వేప్పిస్తానని మాట ఇచ్చినాడు. ఆ మాట ఇచ్చిన ప్రకారం ఇప్పుడు నీటి బోరును వేసి వాళ్ళను నీటి ఇబ్బందినుండి విముక్తిని చేశారు. నా సంతోషంతో అక్కడ ఉన్నటువంటి కాలనీవాసులు కంచి పరమేశ్వర్ రెడ్డిని శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ 40 సంవత్సరాల వేసిన మంచినీటి బోర్ నుంచి పైపులు లీకేజ్ వలన తరచూ రిపేర్ అవుతూ మురుగునీరు ఆ పైపుల్లో కలుస్తూ మేము అందరం ఈ సమస్యతో ఇబ్బందిపడుతుంటే అడగకముందే మా సమస్యను తెలుసుకొని ఈ రోజు మంచినీటి బోర్ ను వేసి మా యొక్క దాహార్తిని తీర్చిన కంచి పరమేశ్వర రెడ్డి మా జీవితకాలం మా కాలనీవాసులు గుర్తుంచు కుంటామని వారు అన్నారు. కంచి పర పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మీకు మీ ఆడ పిల్లలకు బాల్య వివాహాల నిర్మూలన కొరకు 18 సంవత్సరాలు నిండిన గిరిజన ఆడపడుచులకు పెండ్లి కానుక మరియు వధూవరులకు పట్టు వస్త్రాలను అందిస్తున్నామని అలాగే మీ పిల్లలను 15, 16, 17 సంవత్సరాల లోపు వివాహాలు చేయకుండా 18 సంవత్సరాలు నిండిన తర్వాత ఏదైతే మా ట్రస్టు ద్వారా గిరిజన ఆడపడుచులకు పెళ్లి కానుక మరియు వధూవరులకు పట్టు వస్త్రాల పథకాన్ని వినియోగించు కోమని కోరారు.ముఖ్యంగా సమాజంలో మీరు మారాలి అంటే మీ యొక్క పిల్లలను పాఠశాలకు పంపించండి అలా పంపడం వలన రేపటి తరం వారైనా మార్పు చెంది మీ యొక్క కుటుంబాలు సమాజంలో ఉన్నతంగా బ్రతకొచ్చు దీనికోసం మీ పిల్లల చదువు కోసం మా ట్రస్ట్ అన్ని విధాల సహాయ సహకారములు అందిస్తుందని అయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంచి పరమేశ్వర్ రెడ్డి, కుడుములు సుధాకర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి మరియు ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు

వక్ఫ్ బోర్డు ఆస్తులను పోర్టల్‌లో నమోదు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : జిల్లాలోని వక్ఫ్ బోర్డు ఆస్తులను కేంద్ర ప్రభుత్వ ఆన్లైన్ పోర్టల్‌లో నమోదు చేసే ప్రక్రియను వేగవం తంగా పూర్తిచేయాలని రాష్ట్ర వక్ఫ్ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ షేక్ మహమ్మద్ అలీ ముస్లిం మత పెద్దలకు సూచించారు. శనివారం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో వక్ఫ్ బోర్డ్ ఆధ్వర్యంలో వక్ఫ్ ఆస్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియపై ముతవల్లిలు, ఇమామ్ లు, ముస్లిం కమిటీ సభ్యులు, మత పెద్దలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వక్ఫ్ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ షేక్ మహమ్మద్ అలీ మాట్లాడుతూ మసీదులు, దర్గాలు, స్మశానవాటికలు మొదలైన ముస్లింలకు సంబంధించిన సంస్థల పరిధిలో ఉన్న వక్ఫ్ బోర్డు ఆస్తులను, భూములను, స్థలాలను కేంద్ర ప్రభుత్వ పోర్టల్ అయిన ఉమ్మీద్ పోర్టల్ లో సరైన పత్రాలతో అప్లోడ్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. డిసెంబర్ నెల ఐదో తేదీ రిజిస్ట్రేషన్ కు గడువు ఉన్నట్లు ఆయన చెప్పారు. పోటీ పరీక్షల కోసం త్వరలోనేమైనారిటీవిద్యార్థులకు ఉచిత కోచింగ్ ఇచ్చే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్ట నుందని, ముస్లిం, క్రిస్టియన్, సిక్కులు, జేనులు తదితర మైనార్టీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయనకోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ కుదావన్, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

వన భోజన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర -మర్రిపాడుం మండల కేంద్రంమైన మర్రిపాడులోని పిఎన్ఆర్ బృందావనం లో నేడు జరగబోయే కార్తీక మాస వన భోజన మహెూత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నెల్లూరు జిల్లా యాదవ భవన్ మేనేజింగ్ ట్రస్టీ చైర్మన్ బొమ్మి నాగ కిషోర్ యాదవ్ శనివారం ఓ ప్రకటన లో తెలియజేశారు.

నిరసనలో పాల్గొనండి

(మొదటి పేజి తరువాయి)
పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా సాయి ఎల్లాయి పాలెం తో పాటు చెర్లోపల్లి గ్రామంలో కూడా పర్యటించారు ఈ కార్యక్రమంలో సిపిఐ నెల్లూరు జిల్లా సహాయ కార్యదర్శి నందిపోగు రమణయ్య ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జిలాని ఖాన్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కామేశ్వర రావు, చెర్లోపాలెం లోని స్థానిక సిపిఐ నాయకులు మున్వర్, పెంచలమ్మ విజయమ్మ సీనయ్య తదితరుల తో పాటు అధిక సంఖ్యలో మహిళలు కూడా పాల్గొని తమ సమస్యలను జిల్లా కార్యదర్శి అరిగెల సాయికి వివరించారు

IN THE COURT OF THE IIIrd ADDL. JUNIOR CIVIL JUDGE, NELLORE

O.S. No.999/2023

Balaradh Narendra Prasad
... Plaintiff
Vs
Chennakesavula Uma Maheswara Rao
...Defendant

NOTICE TO DEFENDANT

Chennakesavula Uma Maheswara Rao S/o Soolamaiah, Retd. Work Inspector, R&B Department, R/o D.No.26-9-40, Backside of KNR Municipal High School, C/o Anuradha Bhakthvatsala Nagar, A.K. Nagar Post, Nellore City.

పై నెంబరు కేసులో వాది మీమీద పై వారి కోర్టులో ప్రామిసరీ నోటు బాకీ రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం తేది 16-12-2025న వాయిదా వేసియున్నారు. ఆ రోజు ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గాని వకీలు ద్వార గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసింది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

BASIREDDY NARAYANA REDDY
B.Sc., B.L., M.B.A.,
ADVOCATE, NELLORE

మతోన్మాద ఉగ్రదాడులను ఖండించండి: ప్రజా సంఘాలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : మతోన్మాద ఉగ్రదాడులను ప్రతి ఒక్కరు ఖండించాలని ప్రజా సంఘాల కమిటీల ఆధ్వర్యంలో గాంధీబొమ్మ దగ్గర నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ నెల్లూరు జిల్లా కార్యదర్శి రమణ మాట్లాడుతూ ఉగ్రదాడులను ప్రతి ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. మతోన్మాద ఉగ్రదాడులు జరగకుండా కేంద్ర ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. డాక్టర్ రఫీ మాట్లాడుతూ మతం ఆధారంగా ఏ దాడి జరిగిన లౌకిక భారతదేశంలో ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ మాట్లాడుతూ ఆరు నెలల కాలంలో రెండు దాడులు జరిగాయని నిందితులు ఏ మతం వారైనా ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలన్నారు కేంద్ర ప్రభుత్వం కూడా తగు జాగ్రత్తలు తీసుకొని దాడులు జరగకుండా చూడాలని తెలిపారు. ఐద్వా జిల్లా అధ్యక్షులు శివకుమారి మాట్లాడుతూ దాడుల తర్వాత చనిపోయిన వ్యక్తుల కుటుంబాల పరిస్థితి ఏంత దయనీయంగా ఉంటుందో కూడా ఆలోచించాలని, దాడులు జరగకుండా కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కొండా ప్రసాద్, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ అజీజ్, కాంగ్రెస్ మైనారిటీ నాయకులు హనీఫ్, ఆవాజ్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ రఫీ, ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ రియాజ్, ఫయాజ్, చాన్ బాషా, నజీర్ భాషా, బిపి నరసింహ, ఐద్వా జిల్లా నాయకులు సుబ్బమ్మ, షంషాద్ తదితరులు పాల్గొన్నారు.

కలువాయిలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర

విశాలాంధ్ర-కలువాయి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలు మేరకు ప్రతినెలా మూడో శనివారం నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని బివిఎస్ఆర్ జడ్పీ హైస్కూల్ విద్యార్థుల లతో కలిసి మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ర్యాలీ బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడి అందరూ చేత ప్రతిజ్ఞ చేయించారు . ఈ క్రమ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి వ్యక్తిగత పరిశుభ్రత పాటించి ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సిహెచ్ వరప్రసాద్ రెడ్డి, మండల పరిషత్ సీనియర్ సహాయకులు మలిశెట్టి రమేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి ఎన్. సుధాకర్ హై స్కూల్ ఉపాధ్యాయులు,పెంచల పుల్లయ్య, రాజా, జూనియర్ సహాయకులు కె.వి శ్రీనివాసులు మండల రిసోర్స్ కోఆర్డినేటర్ పార్లపల్లి సునీల్ సచివాలయ సిబ్బంది మరియు హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ భగవాన్ వెంకయ్య స్వామికి పంచామృతాలతో అభిషేకం

విశాలాంధ్ర:-మనుబోలు : మనుబోలు చెర్లోపల్లి రైల్వే గేట్ సమీపాన వెలసి ఉన్న శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి వారి యొక్క దేవస్థానం వద్ద శనివారం విశేష పూజ కార్యక్రమాలు, స్వామి వారికి కార్తీక మాసం సందర్భంగా విశ్వనాథ స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించడం జరిగినది.అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఉభయ దాతలుగా చేవూరు రమేష్ యాదవ్, రమ్యశ్రీ వారి కుమారుడు వెంకట దీక్షిత్ కుమార్తె వెంకట శాన్విక వ్యవహరించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు శ్రీనివాసులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు.

బాలల దినోత్సవంల డాక్టర్ కందుకూరు

విశాలాంధ్ర-రాపూరు: చౌక చర్ల గ్రామం ఉన్న త పాఠశాల లో ఉదయం జరిగిన బాలల దినోత్స వం సందర్భంగా అన్నారెడ్డి మస్తాన మ్మ, రిటైర్ హైకోర్టు జడ్జి,వంకీ పెంచ లయ్య ఆదిశంకర కళాశాల అధినే త, మల్లిరెడ్డి శ్రీనివాసులరెడ్డి ప్రముఖ లాయర్, వాసిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి రిటైర్ ఎంప్లాయ్,నాటకం సుధా కర్ గారు రిటైర్ సబ్ ఇన్స్పెక్టర్, గా ర్ల స్ఫూర్తి తో జలదంకి శ్రీనివాసులు నాయుడు రాజా ట్రేడర్ నెల్లూరు, నాటకం సుధాకర్ రిటైర్ సబ్ ఇన్స్పె క్టర్, కందుకూరి చంద్రశేఖర్ ఆర్ ఎం పి డాక్టర్ రాపూరు, నాటకం రమేష్ షార్ ఉద్యోగి, ఆత్మకూరు రంగారావు టీచర్,సమాధి శ్రీనివా సులు యాదవ్ మాజీ సర్పంచ్ చౌకచెర్ల, సోటూరు శ్రీధర్ రెడ్డి వంకీ ప్రతాప్ యాదవ్ అసిస్టెంట్ ప్రొఫె సర్ ఆదిశంకర కళాశాల విరాళం తో స్కూలు పిల్లలు కు విద్యా సామగ్రిని మరియు ఆహా ర పదార్థాలను ఇవ్వ టము జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్కూల్ సిబ్బంది మరి యు హెడ్మాస్టర్ గార్లు కు పూర్వ విద్యార్థు లు అభినందనలు తెలియజేశారు. అలాగే వాసి రెడ్డి శ్రీనివాసులు రెడ్డి గ పూర్వ విద్యార్థులు పూలమాల శాలువాతో సత్కారం చేశారు.

టిడిపి నాయకుడు అశోక్ రెడ్డి మృతి

విశాలాంధ్ర-ముత్తుకూరు: తెలుగుదేశం పార్టీ ఏర్పాటు అయినప్పటి నుండి చనిపోయే వరకు తెలుగుదేశం పార్టీ కోసం ఎనలేని కృషి చేసిన బ్రహ్మ దేవం పంచాయితీ ఈదుల వారి పాలెం కు చెందిన మంది పాటి అశోక్ రెడ్డి గుండెపోటుతో మృతి చెందడం పార్టీకి తీరనిలోటు అని టిడిపి తిరుపతి పార్లమెంటు గౌరవాధ్యక్షులు, జిల్లా బ్రాహ్మణ సంఘం నాయకులు కొత్తపల్లి రమేష్ కుమార్ శర్మ అన్నారు. శనివారం ఈ మేరకు ఆయన మాట్లాడుతూ పంచాయతీలు తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి పార్టీ చేసే కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేవాడని ఆయన తెలిపారు.

వైసీపీ కార్యకర్తకు అండగా కడివేటి ఆర్థిక సాయం

విశాలాంధ్ర:-మనుబోలు : మనుబోలు మనుబోలు ఉప సర్పంచ్ మరియు వైయస్సార్సీపీ యువజన విభాగం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి మానవత్వాన్ని మరోసారి చాటుకున్నారు. నారాయణ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మంజుందర్‌ను శనివారం ఆయన సందర్శించి ఆరోగ్య స్థితిని తెలుసుకున్నారు.కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పడంతో పాటు వైద్య చికిత్స కోసం 20 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. కష్టసమయంలో ప్రజల పక్కన ఉండటం మనందరి బాధ్యత అని, చిన్న సహాయం కూడా ఆపదలో ఉన్నవారికి పెద్ద ధైర్యం అవుతుందని ఈ సందర్భంగా అన్నారు.సమాజం లో ఎవరైనా కష్టం లో ఉన్నపుడు వారి పక్కన నిలబడడం మనందరి బాధ్యత సాయం పరిమాణం కాదు సమయానికి అందించడమె ముఖ్యం అన్నారు.

డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల శనివారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. సమావే శం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హనుమంతయ్య తన ఉపన్యాసం లో విద్యార్థులు గ్రంథాలయాల విని యోగం తో జ్ఞాన సముపార్జన చేసు కోగలరని , పుస్తక పఠనం వలన కలిగే ప్రయోజనాలు తెలియ చేసారు.ఈ సందర్భంగా కళా శాల గ్రంధా లయ అధికారి కే.నాగరాజు విద్యా ర్థులకు ఉపన్యాసం, వ్యాస రచన, క్విజ్ వంటి పోటీలు నిర్వహిం చారు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసారు .

దత్తాత్రేయస ఆలయం వద్ద స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర

విశాలాంధ్ర-లింగసముద్రం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ప్రతినెల మూడో శనివారం నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర ఈ కార్యక్రమాన్ని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్ర ప్రసాద్ ఆలయ సిబ్బందితో కలిసి పరిసరాలను శు భ్రంగా ఉంచుకోవాలి అని ఆదేశించి దేవాలయ ప్రాంగణాన్ని శుభ్రం చేయించారు ఆలా సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మాట్లాడుతూ ప్రతి వ్యక్తిగత పరిశుభ్రతను పాటించి ఆరోగ్యంగా ఉండాలని మరియు దేవాలయానికి వచ్చేటటువంటి భక్తులకు అపరిశుభ్రంగా ఉండకుండా పారిశుద్ధ్య చర్యలు తీసుకోవాలని ఆలయ సిబ్బందికి వివరించారు ఈ కార్యక్రమంలో ఆలయంలో పనిచేసే అర్చకులు మరియు పరిచారకులు అలాగే ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

లెప్రసీపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-కలువాయి :కలువాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు శనివారం డాక్టర్ విజయలక్ష్మి, రమ్య, సిబ్బం దికి లెప్రసి పై అవగాహన సదస్సు నిర్వహించారు. డాక్టర్లు మాట్లాడు తూ ఈనెల 17వ తేదీ నుండి 30 తేదీ వరకు ఆశాలు ప్రతి ఇంటికి వెళ్లి ఇంటిలోని అందర్నీ పరీక్షించి కుష్టు వ్యాధికి సంబంధించిన మచ్చలు ఎవరికైనా ఉంటే గుర్తించి, వారికి తదుపరి పరీక్షలు చేయించి. ఉచితంగా మందులు సరఫరా చేయాలని తెలిపారు. ఈ అవగాహన సదస్సులో ఆరోగ్య విస్తరణ అధికారి బాల కొండయ్య, ల్యాబ్ అసిస్టెంట్ శ్రీనివాసులు, ఏఎన్ఎంలు, ఎమ్ హెచ్ పి లు, ఆశాలు, పాల్గొన్నారు.

కోటి సంతకాలతో ప్రైవేటీకరణను అడ్డుకుంటాం

విశాలాంధ్ర-మనుబోలు: కోటి సంతకాలతో మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను అడ్డు కొంటామని వైసిపి సర్వేపల్లి సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుంజి రమేష్ అన్నారు. శనివారం మనుబోలు మండలం గోవిందరాజపురంలో ఆయన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి చేపట్టిన కోటి సంతకాల ప్రజా ఉద్యమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించారు.

మజుందర్ కు సాయం అందించిన గుండాల

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు వైకాపా కార్యకర్త మజిందర్ నెల్లూరు నారాయణ హాస్పిటల్ లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న విషయం పాఠకులకు తెలిసిందే, ఈ క్రమంలో చేగువేరా ఫౌండేషన్ అధ్యక్షులు గుండాల ఆదినారాయణ మజుందర్‌ను శనివారం పరామ ర్శించి 10000 సాయం అందించారు. ఈ సందర్భంగా త్వరగా కోలుకోవాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాం అన్నారు. ఆపదలో ఉన్న వారికి తమ వంతు సాయం అందించడం బాధ్యతగా భావిస్తున్నాం అన్నారు. మహేందర్ త్వరగా కోలుకొని మరల మామూలు మనిషిగా పార్టీకి సేవలు అందించాలని కోరారు. ఆయనతోపాటు వినోద్, ఉన్నారు.

ఘనంగా దగుమాటి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-బిట్రగుంట : బోగోలు మండలం ఇద్రంలోని అంబేద్కర్ కూడలి,రాజా వీధిలోని ప్రాథమిక పాఠశాల, చెంచులక్ష్మి పురంలోని నాగులవరం ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం కార్యాలయ ప్రాంగణంలో శనివారం మండల కన్వీనర్ నాగేశ్వరావు, పి.ఎ.సి.యస్ అధ్యక్షుడు చిలకపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కేక్ కటింగ్ నిర్వహించిన అనంతరం పేద ప్రజలకు దుప్పట్లు,చీరలు మరియు సుమారు 300 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పై కార్యక్రమంలో నాగులవరం సొసైటీ డైరెక్టర్లు వాయిల సుధాకర్, సొసైటీ డైరెక్టర్ లక్కాకుల మాధవరావు, మండల టిడిపి ఉపాధ్యక్షులు కుంచాల తిరుమలేశు, ప్రధాన కార్యదర్శి లేళ్లపల్లి సుధీర్, ప్యాట్రిక్, దేవరాల తిరపతి, మండల బిజెపి అధ్యక్షులు వీరాల శ్రీనివాసులు యాదవ్, మాజీ అధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు, కాంద్ర రఘురాములు, గణేశంరమేష్ రెడ్డి, మండల ఐటీడీపీ అధ్యక్షులు గోచిపాతల సంజయ్, గనిపినేని నాగరాజు, అర్చుత రాజ్ (మాక), ,పుచ్చకాయల రమేష్, బుధ్ధయ్య, మహిళ నాయకురాలు మల్లి అరుణమ్మ,ఎల్లమ్మ, పులిలిందల వినోద్, గోసాల శ్యాంసుందర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

పతిపక్షాల ఆరోపణలు తిప్పి కొట్టాలి

విశాలాంధ్ర-ముత్తుకూరు: అభివృద్ధి సంక్షేమ ధ్యేయంగా రాష్ట్రంలో పూటను ప్రభుత్వం చేస్తుంటే ప్రతిపక్షా విమర్శిస్తున్నా యని అలాంటి ఆరోపణలు తెలుగు యువత తిప్పి కొట్టాలని మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నీలం మల్లికార్జున యాదవ్, మాచిరెడ్డి శ్రీధర్ రెడ్డిలు కోరారు. శనివారం మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో తిరిగి యువత మండల కమిటీని ప్రకటించారు. తెలుగు యువత మండల అధ్యక్షులుగా కష్టపట్టణంకు చెందిన రాగాల శివకృష్ణ, ఉపాధ్యక్షులుగా తుమ్మల శ్రీనాథ్ , కారేటి సునీల్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా నాసిన హేమంత్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఆర్గనైజింగ్ సెక్రెటరీగా మేకల శివకుమార్, వేలపాలెం సతీష్ రెడ్డి, మక్కి శ్రీహరి, జాయింట్ సెక్రెటరీ దాసరి అచ్చయ్య, పట్టపు సురేంద్ర, ముత్తుకూరు సుధాకర్, ఐ టి డి పి మండల అధ్యక్షులుగా బ్రహ్మదేవం కు చెందిన

పుస్తకాల ప్రదర్శన

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి గ్రంధాలయం నందు శనివారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల భాగంగా విద్యార్థులకు పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ పి. సుధాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వచ్ఛతపై విద్యార్థులకు అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-ముత్తుకూరు పరిసరాల పరిశుభ్రతతో పాటు, వ్యక్తిగత పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన ఉండాలని స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ కల్పనా రెడ్డి తెలిపారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండలంలోని దమ్మాయిపాలెం ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి తన వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల శుభ్రతను కూడా పాటించాల్సి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా కల్పనా రెడ్డినీ సన్మానించారు.అనంతరం ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగమణి, ఈఓ పిఆర్డి హేమంత్ కుమార్, ఏవో శివ భాస్కరరావు, మండల విద్యాశాఖ అధికారి మధుసూదన్ ,నారికేళ్లపల్లి సచివాలయ కార్యదర్శి యస్ దాని భాష, పంచాయతీ కార్యదర్శి కల్పన, పంటపాలెం సాగునీటి సంఘం ఉపాధ్యక్షులు పదాల నర్సారెడ్డి, నాయకులు సన్నారెడ్డి సుధాకర్ రెడ్డి, దువ్వూరు కృష్ణారెడ్డి, ఆకుల ఈశ్వర్ రెడ్డి, కోటేశ్వరరావు, తానే చిన్న, ఆలపాక బాల కుమార్, తేన్నెల్లిపూడి వెంకయ్య, ఉప్పల రామచంద్రయ్య, మూగ ప్రసాద్, దమ్మాయి శ్రీనివాసులు , నెలిపూడి నరసయ్యతదితరులు పాల్గొన్నారు.

ప్రజా ప్రతినిధుల జమ ఖర్చులను బహిర్గతం చేయాలి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: ప్రతి ఏడాది ప్రజా ప్రతినిధుల జమ ఖర్చులను బహిర్గతము చేయాలని ప్రముఖ లాయర్ దశరథరామిరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం నెల్లూరు జిల్లా జర్నలిస్ట్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయ ప్రతినిధులపై ప్రభుత్వ ఖర్చులను ఏకీకృతంగా, పారదర్శకంగా ప్రకటించే ప్రత్యేక విభాగం "పొలిటికల్ డిపార్ట్మెంట్" ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ప్రజా ధనం పారదర్శకతతో వినియోగం, ప్రజాస్వామ్యానికి పునాదులు ముద్ర రాజకీయ వ్యయాలపై సమగ్ర నివేదిక ఉంటేనే ప్రజాస్వామ్య వెలుగులోకి వస్తుందన్నారు. ప్రజా ప్రతినిధుల జీతాలు, ప్రయాణాలు, భద్రత, కార్యాలయ నిర్వహణ ఖర్చులు ప్రతి సంవత్సరం ప్రజల ముందుకు అంతర్జాతీయ దేశాలలోనూ ఇలా చేయడం వల్లే ప్రజాస్వామ్యం బలపడుతుందన్నారు. ప్రజలకు నిజమైన సమాచారాన్ని అందించి నప్పుడే ఆర్థిక బాధ్యత పెంచుతుందన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రాంతీయ సదస్సు పోస్టర్ల ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు : భవన నిర్మాణ కార్మిక సంఘం రాయలసీమ నెల్లూరు జిల్లాల ప్రాంతీయ సదస్సు ఈనెల 30వ తేదీ కడపలో జరుగుతుందని అందుకు సంబంధించిన వాల్ పోస్టర్లను కరపత్రాలను ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు కే ఆంజనేయులు శనివారం నెల్లూరులోని బారకా సెంటర్లో విడుదల చేశారు ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఆంజనేయులు, ముక్తియార్ లు మాట్లాడుతూ 30వ తేదీ కడపలో జరిగే రాయలసీమ జిల్లాలు నెల్లూరు జిల్లా ప్రాంతీయ సదస్సు కడపలో జరుగుతుందని ఈ సమావేశ ఈ సదస్సుకు జిల్లాలోని భవన నిర్మాణ కార్మికులందరూ పాల్గొని ఈ సదస్సు జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు సుబ్బరాయుడు, నరసింహ చారి, అస్లాం,, రమేష్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న పుస్తక ప్రదర్శన

విశాలాంధ్ర - పొదలకూరు: పొదలకూరు లోని శాఖా గ్రంథాలయం లో 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ప్రదర్శనలోని వివిధ రకాల పుస్తకాలను పొదలకూరు ఎంపీపీ జెడి స్కూల్ ఉపాధ్యాయిని అనిత, విద్యార్థులు, ఉపాధ్యాయులు ,పలువురు తిలకించారు.ఈ సందర్భంగా లైబ్రేరియన్ కల్పన మాట్లాడుతూ పుస్తకాల ప్రాముఖ్యతను వివరించారు. ఈనెల 20వ తేదీ వరకు వారోత్సవాలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

పెన్నానది నుంచి బుజబుజ నెల్లూరు వరకు

ఎక్స్ ప్రెస్‌వే నిర్మించాలి: ఎమ్మెల్యే సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : పెన్నానది నుంచి బుజబుజ నెల్లూరు వరకు ఎక్స్ ప్రెస్ వే నిర్మాణంతో ట్రాఫిక్ సమస్యపరిష్కారం కావడంతో పాటు ప్రమాదాలకు చెక్ పడే అవకాశం ఉందని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి లేఖ రాశారు ఆ లేఖలోని సారాంశం నెల్లూరు చెన్నైల మధ్య జాతీయ రహదారిని ఆరులేన్లుగా విస్తరించేందుకు అనుమతి ఇచ్చినందుకు ధన్యవాదములు నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని అయ్యప్పగుడి, కనుపర్తిపాడు, చింతారెడ్డిపాలెం క్రాస్ రోడ్డు వద్ద రోడ్డు అండర్ బ్రిడ్జీల (ఆర్.యు.బి) నిర్మాణాలు చేపట్టినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు వేగంగా అభివృద్ధి చెందుతున్న నెల్లూరు నగరంలో మౌలిక వసతుల బలోపేతానికి, రవాణా సదుపాయాల మెరుగుదలకు ఈ నిర్మాణాలు దోహదం చేస్తాయి ఈ మూడు ఆర్.యు.బీల నిర్మాణం చేపట్టినప్పటికీ సుందరయ్య కాలనీ, ఎన్టీఆర్ నగర్, కోడూరు బీచ్, మైపాడు బీచ్పెన్నానది నుంచి బుజబుజనెల్లూరు వరకు ఎక్స్ ప్రెస్ వే నిర్మించాలి రోడ్డుల క్రాసింగ్ ల వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి మరోవైపు పెన్నానది వద్ద నుంచి బుజబుజనెల్లూరు వరకు జాతీయ రహదారికి ఇరువైపులా నెల్లూరు నగరం వేగంగా విస్తరిస్తోందిహైవేకి ఇరువైపులానివాసాలు, వాణిజ్య, పారిశ్రామిక నిర్మాణాలు పెరుగుతున్నాయి

త్వరలో చేపట్టబోయే ఆరులేన్ల రహదారితో నగర అంతర్గత రోడ్డు నెట్ వర్క్ కీలకంగా మారనుంది.వాహనాల రద్దీ పెరగడంతో పాటు రోడ్డు ప్రమాదాలు, ప్రాణనష్టం అధికమవుతున్నాయి ఈ అంశాలన్నింటిని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ ను తగ్గించడంతో పాటు ప్రయాణికుల భద్రత నేపథ్యంలో ఎక్స్ ప్రెస్ వే నిర్మించాల్సిన అవసరం ఉందిహైదరాబాద్లో మెహిదీపట్నం నుంచి విమానాశ్రయం వెళ్లేమార్గంలో నిర్మించిన తరహాలో పెన్నానది నుంచి బుజబుజనెల్లూరు వరకు ఎక్స్ ప్రెస్ వే నిర్మించాలి ఎక్స్ ప్రెస్ వే అందుబాటులోకి వస్తే ట్రాఫిక్ సమస్య పరిష్కారమై రోడ్డు ప్రమాదాలు తగ్గడమే కాకుండా నెల్లూరు నగరం మరింత అభివృద్ధిచెందేందుకు దోహదం చేస్తుంది కావున నెల్లూరులో ఎక్స్ ప్రెస్ వే ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని కోరు తిన్నాను అని లేఖ రాశారు.

వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కావలి : పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు ధనలక్ష్మి దంపతుల కుమారుడు గౌతమ్ వివాహ రిసెప్షన్ కార్యక్రమం కావలి పట్టణంలోని ఎస్ఎంకే కన్వెన్షన్లో శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే జన్మది నాన్ని పురస్కరించుకొని, వధూవరుల సమక్షంలో ప్రత్యే కంగా జన్మదిన కేక్ కట్ చేశారు.

పెట్రోల్ బంకులలో చోరీలకు పాల్పడే

అంతర్రాష్ట్ర దొంగల అరెస్టు

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూరు ప్రాంతంలో ఇటీవల పెట్రోల్ బంకుల వద్ద ఏటీఎం కార్డుల ద్వారా నగదును బదలాయింపు చేసే స్వైప్ మెషిన్లను చోరీ చేసిన ఇద్దరు ముద్దాయిలను ఆత్మకూరు పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ విషయమై ఆత్మకూరు డిఎస్పీ కే.వేణుగోపాల్, సిఐ గంగాధర్, ఎస్సై జిలాని భాష ఆత్మకూర్ సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆత్మకూరు, సంగం ప్రాంతాలలో చోరీకి పాల్పడిన నరసరావుపేట, చిలకలూరిపేట ప్రాంతానికి చెందిన ఆనాల శివ, నల్లమాల ఎర్రబ్బాయి అనే ఇద్దరిని ఆత్మకూరు పోలీసులు అరెస్టు చేసి వారి నుండి 1,90,000 నగదును, ఒక స్వైప్ మెషిన్, ఓ స్కూటర్ ను స్వాధీనం చేసుకున్నారు.కేసు విషయమై డీఎస్పీ కే.వేణుగోపాల్ మాట్లాడుతూ పట్టుబడిన వీరు ఇద్దరూ మరో ముగ్గురితో కలిసి రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇటువంటి చోరీలు పాల్పడ్డారని వీరిపై ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో 24 కేసులు ఉన్నాయని డిఎస్పి తెలిపారు. ఆత్మకూరు డివిజన్ పరిధితోపాటు జిల్లాలో పెట్రోల్ షాపుల నిర్వాహకులు ఇటువంటి నేరాల పట్ల అవగాహన కలిగి ఉండి నగదు లావాదేవీలలో జాగ్రత్త వహించాలని సూచించారు.

కనుపూరు కాలువకు నీటి విడుదల

విశాలాంధ్ర - పొదలకూరు: సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం కనుపూరు కాలువ కు తెలుగుదేశం పార్టీ నాయకులు,నీటి పారుదల శాఖ అధికారులు సంగం హెడ్ రెగ్యులేటర్ నుంచి 400 కూసెక్కు ల నీటిని విడుదల చేశారు. నెల్లూరు జిల్లా పరిషత్ లో ఇటీవల జరిగిన ఐఏబి సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు ఈ నీటిని విడుదల చేసినట్లు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కనుపూరు కాలువ ప్రాజెక్టు చైర్మన్ వర్దినేని మస్తాన్ నాయుడు, పొదలకూరు మండల పార్టీ అధ్యక్షులు, పిఏసిఎస్ చైర్మన్ తలచిరు మస్తాన్ బాబు, వెంకటాచలం మండలం చౌటపాలెం పిఏసిఎస్ చైర్మన్ రాపూరు రాధా కృష్ణ మ నాయుడు,క్లస్టర్ ఇంచార్జ్ అడపాల సుధాకర్ రెడ్డి, ఎద్దుల అజయ్ కుమార్ రెడ్డి, విరువూరు సర్పంచ్ జగన్, నీటి పారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ రాష్ట్ర పాలకమండలి సభ్యునిగా రవిప్రకాష్

విశాలాంధ్ర - దగదర్తి : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ పాలకమండలి సభ్యునిగా కావలి రెడ్ క్రాస్ చైర్మన్ దాకారపు రవిప్రకాష్ ప్రమాణస్వీకారం చేశారు. రెడ్ క్రాస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ ఎన్నికలు శనివారం విజయవాడలోని రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యాలయంలో జరిగాయి. రాష్ట్రంలోని అన్నీ జిల్లాల ప్రతినిధులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యుల ప్రమాణస్వీకారం, అనంతరం రాష్ట్ర పదాధికారుల ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా నూతనంగా చైర్మన్ గా ఎన్నికైన వైడి రామారావు మాట్లాడుతూ రవిప్రకాష్ సుదీర్ఘ కాలంగా రెడ్ క్రాస్ ఉద్యమంలో పాల్గొంటూ, 1998 నుండి కావలి రెడ్ క్రాస్ కార్యదర్శిగా, చైర్మన్ గా, జిల్లా కార్యవర్గ సభ్యునిగా పలు బాధ్యతలు నిర్వహించడంతో పాటు కావలి లాంటి చిన్న పట్టణంలో ఆధునిక రక్తకేంద్రం తదితర సేవలు ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేశారని, రక్తకేంద్రం నిర్వహణ మరియు రక్త దాతల సమీకరణలో అత్యంత అనుభవం కలవారని, ఆయన సేవలను నూతనంగా ఏర్పడిన జిల్లాల చైర్మన్లు వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రవిప్రకాష్ మాట్లాడుతూ, తనకు మూడవ పర్యాయం రాష్ట్ర పాలక మండలి సభ్యునిగా నెల్లూరు జిల్లా నుండి ఎంపిక చేసిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాకు, తన పేరు సూచించిన జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ వాకాటి విజయకుమార్ రెడ్డి మరియు జిల్లా పాలకమండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసారు.